మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

# డ్రీమ్ టైమ్స్

తెలుగు దిన పత్రిక

సోమవారం 09-02-2026
పేజీలు: 8 వెల: రూ.2/-
సంపుటి:5 సంచిక 110

Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District

విలేకరులు కావలెను




తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609

## వైసీపీ మూకలు అసత్య ప్రచారాలు మానుకోండి.

### వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి.


- మంత్రి నారా లోకేష్ మాట్లాడిన వీడియో మీరే చూడండి.
- నంద్యాల తులసిరెడ్డి కి మంత్రి నారా లోకేష్ ప్రశంస.
- చప్పట్లు కొట్టిన కార్యకర్తలు.
- టీడీపీ కార్యకర్తలకు న్యాయం చేస్తా.
- కార్యకర్తల సమస్యలు ధైర్యంగా చెప్పండి.

..సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసే వారిపై పరువు నష్టం దావా వేస్తాం.


**నంద్యాల - ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

మంగళ గిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాపులో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నా పై ఆగ్రహం వ్యక్తం చేశారని కొందరు వైసిపి మూకలు అసత్య ప్రచారాన్ని సీనియర్ న్యాయవాది,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ఖండించారు.ఈ సందర్భంగా ఆయన ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం అక్కడ జరిగిన అంశాలు,విడియో మీడియా కు అందించి వాస్తవాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధ్యక్షతన బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ జరిగిందన్నారు.రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు హాజరయ్యారన్నారు.సమావేశంలో సాయంత్రం నాలుగు గంటలకు నాకు అవకాశం వచ్చిందన్నారు.ఆళ్లగడ్డ నియోజక వర్గం లోని బూత్ లలో నెలకొన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చానన్నారు.బూత్ లలో కార్యకర్తల సమస్యలు స్థానిక ఎమ్మెల్ల దృష్టికి తీసుకొచ్చానన్నారు.ప్రధానంగా

-మిగతా 3 లో







## సంఘ్ ఆదేశిస్తే తక్షణం పదవి నుంచి దిగిపోతా

- నాకు 75 ఏళ్లు నిండాయి.. అయినా పదవిలో కొనసాగాలని సంఘ్ చెప్పింది
- సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి
- అప్పుడు ఆ పురస్కారానికే ప్రతిష్ఠ
- బంగ్లాలో హిందువులు ఐక్యంగా పోరాడాలి
- వివాదాల్లేని ఉమ్మడి పౌరస్మృతి అవసరం

**ముంబై,**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆదేశిస్తే దిగిపోవడానికి సిద్ధమేనని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. తనకు 75 ఏళ్లు పూర్తయ్యాయని, సాధారణంగా 75 ఏళ్లు దాటాక ఏ పదవిలోనూ లేకుండా పనిచేయాలంటారని, సంఘ్ ఆదేశిస్తే తప్పుకుంటానని చెప్పారు. అయితే తనను సంఘ్ కొనసాగాలని చెప్పిందన్నారు. ముంబైలో జరిగిన సంఘ్ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ-సంఘ్ పరివార్‌లో రిటైర్‌మెంట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో భాగవత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**మెజారిటీ, మైనారిటీ లేదు.. అంతా ఒకటే**

అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుని, ఎలాంటి వివాదాల్లేకుండా ఉమ్మడి పౌరస్మృతి రూపొందించాలని భాగవత్ అన్నారు.

-మిగతా 3 లో

## నేడు సీఎం నేతృత్వంలో మంత్రులు, కార్యదర్శుల భేటీ

### జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యలపై చర్చ




- ఆదాయార్జన శాఖలు,కేంద్ర ప్రాయోజిత పథకాలు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- వర్చువల్‌గా హాజరుకానున్న కలెక్టర్లు, ఎస్పీలు

**అమరావతి, - ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మంత్రులు, వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు సచివాలయంలో జరిగే ఈ సమావేశంలో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ -జీఎస్డీపీ) వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌పై సీఎం సుదీర్ఘంగా సమీక్షించనున్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొంటారు. జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర- 2047 విజన్ లక్ష్యాలతో పాటు

-మిగతా 3 లో



## ఈడీ రెడీ

- కల్తీ నెయ్యి ముడుపులపై కేసు నమోదు
- హవాలా గుట్టు తేల్చేందుకు.. మనీలాండరింగ్ చట్టం కింద ఈసీఐఆర్
- లబ్ధిదారులు, ఏజెంట్లకు త్వరలో నోటీసులు

**అమరావతి,**

తిరుమల లడ్డూ ప్రసాదానికి జగన్ హయాంలో కల్తీ నెయ్యి సరఫరా చేసే క్రమంలో ముడుపులు ఇచ్చిన, పుచ్చుకున్న వారి పనిపట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగప్రవేశం చేసింది. హవాలా ద్వారా డబ్బులు చేతులు మారినట్లు తేలడంతో మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) నమోదు చేసింది. సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం.. నాలుగేళ్లకు పైగా జరిగిన నెయ్యి సరఫరాలో నాటి టీటీడీ బోర్డు చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నప్పన్న మొదలుకొని

-మిగతా 3 లో



## మలేసియాలో త్వరలో యూపీఐ సేవలు..

- భారతీయులకు మేలు.. వెల్లడించిన మోదీ
- రక్షణ, వ్యాపారం, సహకారం,సెమీకండక్టర్ల సరఫరా వంటి అంశాల్లో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు

**న్యూఢిల్లీ,**

ఇండియాలో దూసుకుపోతున్న యూపీఐ సేవలు త్వరలో మలేసియాలో కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ.. మలేసియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం మలేసియాలో మోదీ పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. మలేసియాలో కూడా త్వరలోనే యూపీఐ సేవల్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు.అయితే, ఎప్పటినుంచి అందుబాటులోకి వచ్చేది వెల్లడించలేదు. ఈ సేవలు అక్కడ ఉంటున్న భారతీయులకు మేలు కలిగిస్తాయని మోదీ అన్నారు. మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్,

-మిగతా 3 లో

## నేడు ఢిల్లీకి చంద్రబాబు

- రేపు అమిత్‌షా సహా కేంద్ర మంత్రులతో భేటీ
- మంగళవారం సాయంత్రం తిరిగి బెజవాడకు

**అమరావతి,**

సీఎం చంద్రబాబు సోమవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రాత్రి 7.20 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో బయల్దేరి 9.35కి అక్కడకు చేరుకుంటారు. 1-జన్‌పథ్ నివాసంలో రాత్రికి బస చేస్తారు. మంగళవారం పలువురు కేంద్ర మంత్రులను కలుస్తారు. హోంమంత్రి అమిత్‌షాతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలో బయల్దేరి 8గంటలకు విజయవాడ చేరుకోనున్నారు.



## తెలంగాణలో‘రహ-వీర్’!

- రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడితే రూ.25 వేల ప్రోత్సాహకం
- రాష్ట్ర రవాణాశాఖ శ్రీకారం

**హైదరాబాద్/- ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘రహ-వీర్’ పథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు రవాణా శాఖ వెల్లడించింది. ప్రమాదం జరిగిన వెంటనే భయపడకుండా ముందుకు వచ్చి బాధితుల ప్రాణాలను కాపాడిన సాధారణ పౌరులను (గుడ్ సమారిటన్స్) ఈ పథకం ద్వారా ప్రోత్సహించి గౌరవించనున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడిన ప్రతి వ్యక్తిని ‘రహ-వీర్’గా గుర్తించి, ఈ పథకం కింద రూ.25,000 బహుమతితో పాటు

-మిగతా 3 లో




## మార్చి 31 నాటికి.. నక్సల్స్ రహిత దేశంగా భారత్

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- రాయ్‌పూర్‌లో అధికారులతో సమీక్ష

**న్యూఢిల్లీ, - ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

రానున్న మార్చి 31కల్లా భారత్ నక్సల్స్ రహిత దేశంగా మారబోతోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. మరికొద్ది వారాల్లో గడువు ముగియనుండడంతో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లపై ఛతతిస్ గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతా బలగాలను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను

-మిగతా 3 లో



# గుజరాత్‌లో యూరియా, డిటర్జెంట్‌తో పాలు

## ఫ్యాక్టరీపై అధికారుల దాడులు



**అహ్మదాబాద్ – ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
గుజరాత్‌లోని ఓ ఫ్యాక్టరీ దాదాపు ఐదేండ్లుగా కల్తీ (సింథటిక్) పాలను తయారు చూస్తూ అమ్ముకుంటున్నది. నిజమైన పాలకు బదులుగా రసాయన మిశ్రమాన్ని (యూరియా, డిటర్జెంట్) ఉపయోగించి రహస్యంగా సింథటిక్ పాలను తయారుచేస్తున్న సంగతి అధికారుల సోదాల్లో బయటపడింది.సబర్కాంత జిల్లాలోని ఓ ఫ్యాక్టరీపై ఆదివారం ఎఫ్ఎస్ఎస్ఏ అధికారులు జరిపిన దాడుల్లో ఈ సంగతి వెలుగుచూసింది. దీంతో ఈ ఫ్యాక్టరీ తయారుచేసిన కల్తీ పాలను వాడిన వినియోగదారుల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నది. తక్కువ మొత్తంలో నిజమైన పాలను వాడుతూ యూరియా, ప్రాసెస్ చేసిన పౌడర్‌లను కలుపుతున్నట్టు అధికారులు కనుగొన్నారు. రసాయనాలను, పౌడర్లను జోడించటం ద్వారా ప్రతిరోజూ దాదాపు 1,800 లీటర్ల కల్తీ పాలను ఉత్పత్తి చేశారని అధికారులు తెలిపారు.

## 45 ఏండ్ల తర్వాత

# నిందితుడి అరెస్ట్!



**ఖార్‌గోన్ – ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
ఒక వృద్ధుడు 45 ఏండ్ల క్రితం తాను చేసిన దొంగతనాన్ని మరచిపోయి సాధారణ జీవితం గడుపుతున్నాడు. అయితే చట్టం మాత్రం ఆ కేసును జ్ఞాపకం పెట్టుకొని తాజాగా అతడిని అరెస్ట్ చేసింది. పోలీస్ అధికారి శ్వేతా శుక్లా కథనం ప్రకారం.. సలీమ్, మరో ఆరుగురు కలిసి 1980లో బల్సాముంద్ కాకడ్ ప్రాంతంలోని పొలాల నుంచి రూ.100 విలువైన గోధుమలను దొంగిలించారు.ఆ తర్వాత సలీమ్ పక్కనే ఉన్న ధార్ జిల్లాలోని బాగ్ పట్టణానికి పారిపోయి అక్కడ ఒక కిరాణా దుకాణం నిర్వహిస్తూ సాధారణ జీవితం గడుపుతున్నాడు. సలీమ్‌పై వారెంట్ ఉండటంతో ఈ దొంగతనం కేసు కోర్టులో అలాగే పెండింగ్‌లో ఉంది. ఇటీవల మరో నిందితుడి కోసం సైబర్ విభాగం గాలిస్తుండగా సలీమ్ ఆచూకీ తెలిసింది.

# మానవ వ్యర్థాలతో క్యాన్సర్ ఔషధం!



**న్యూఢిల్లీ – ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
: క్యాన్సర్‌కు మానవ వ్యర్థాలతో ఔషధాన్ని కెనడా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. వీటిని 'ఫెకాల్ కాప్సూల్స్' అని, శాస్త్రీయ భాషలో ఫెకాల్ మైక్రోబయోటా లేదా ఎఫ్ఎంటి అని పిలుస్తారు. ఆరోగ్యవంతుడైన మనిషి వ్యర్థాలను ఫ్రీజ్ చేసి, ఎండపెట్టి వాటిని ఎఫ్ఎంటి క్యాప్సూల్స్‌గా తయారు చేస్తారు. ఈ గోలీలు పొట్టలోకి చేరి మంచి సూక్ష్మజీవులను పెంపొందిస్తాయి.ఊపిరితిత్తుల క్యాన్సర్ విషయంలో సాధారణంగా వాడే ఔషధాలతో పోలిస్తే ఈ ఎఫ్ఎంటి గోలీలు 40-45 శాతం ఎక్కువ ప్రయోజనకరంగా పనిచేస్తాయి. వీటిని సాధారణ క్యాన్సర్ ఔషధాలతో కలిపి తీసుకొంటే 80 శాతం ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. చర్మ క్యాన్సర్ విషయానికి వస్తే ఎఫ్ఎంటి పిల్స్‌ను సాధారణ ఔషధాలతో కలిపి తీసుకొంటే 79 శాతం అధిక ప్రయోజనం చేకూరుతుంది.

# చంద్రుడిని ఢీ కొట్టనున్న గ్రహ శకలం!



**న్యూఢిల్లీ,-- ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
తాజా అధ్యయనం ప్రకారం ఒక భారీ గ్రహ శకలం 2032 సంవత్సరంలో చంద్రుడిని ఢీ కొట్టే అవకాశం ఉన్నట్టు తెలిసింది. 2024 వైఆర్4 అనే పేరు గల ఈ ఆస్టరాయిడ్ కాంతిని భూమి నుంచి స్పష్టంగా చూడొచ్చు. దీన్ని డిసెంబర్ 27, 2024న కనుగొన్నారు. మొదట ఇది భూమిని ఢీ కొట్టొచ్చని భయపడ్డారు. అయితే తాజా లెక్కల ప్రకారం ఇది చంద్రుడిని ఢీ కొట్టవచ్చు.డిసెంబర్ 22, 2032న ఇది చంద్రుడికి చాలా దగ్గరగా వెళ్లినప్పుడు చంద్రుడిని ఢీ కొట్టే అవకాశం 4.3 శాతం మేరకు ఉంది. ఇదే జరిగితే చిన్నపాటి అణు శక్తి విస్ఫోటనం జరిగినప్పుడు వెలువడేంత శక్తి వెలువడొచ్చు. దీని వల్ల చంద్రుడిపై కాంతివంతమైన మెరుపు ఏర్పడుతుంది. దీన్ని భూమి నుంచి సాధారణ టెలి స్కోప్‌తో వీక్షించవచ్చు.

# క్యాన్సర్ పరిశోధనలో కేరళ మరో ముందడుగు

### నేడు కొచ్చిన్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి పినరయి విజయన్




**కొచ్చి – ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన చికిత్స, పరిశోధన రంగంలో కేరళ మరో ముందడుగు వేసింది. ప్రపంచస్థాయి సౌకర్యాలతో నిర్మితమైన కొచ్చిన్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ (సిసిఆర్‌సి)ను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించనున్నారు. ఈ నెల 9న సోమవారం మధ్యాహ్నం 3.00గంటలకు కలమస్సేరిలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందని, ఈ కార్యక్రమానికి ఆరోగ్యమంత్రి వీణాజార్జ్, పరిశ్రమల మంత్రి పి.రాజీవ్ హాజరవుతారని అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిసిఆర్‌సితో అత్యుత్తమ క్యాన్సర్ చికిత్స కేరళ ప్రజలకు అందుబాటులోకి రానుంది. రూ.449 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న సిసిఆర్‌సి కేరళలో క్యాన్సర్ సంరక్షణకు అదనపు కేంద్రంగా నిలవనుంది. ఇప్పటికే ప్రభుత్వ రంగంలో రెండు ప్రధాన క్యాన్సర్ సంరక్షణ సంస్థలైన తిరువనంతపురంలోని ఆర్‌సిసి, తలస్సేరిలోని ఎంసిసిలు సేవలను అందిస్తున్నాయి. సిసిఆర్‌సి అధునాతన మరియు అధిక నాణ్యత గల క్యాన్సర్ సంరక్షణను అందిస్తుంది. ఇది కేరళ రాష్ట్రంలో అత్యుత్తమ క్యాన్సర్ చికిత్స మరియు పరిశోధనల్లో మైలురాయిగా నిలవనుంది. కలమస్సేరి మెడికల్ కాలేజీ క్యాంపస్‌లో 12.63 ఎకరాల్లో సిసిఆర్‌సిని అభివృద్ధి చేసినట్లు అధికారులు తెలిపారు. 12 ఆపరేషన్ థియేటర్‌లతో పాటు భవిష్యత్ రోబోటిక్ సర్జికల్ విధానాల కోసం ప్రత్యేకంగా మరో ఆపరేషన్ థియేటర్‌ను నిర్మించామని అన్నారు. సిసిఆర్‌సి క్యాన్సర్ పరిశోధనలకు కూడా ప్రాధాన్యత నివ్వనుందని, స్కానింగ్, ఎక్స్‌రే, రేడియేషన్ థెరపి మరియు ఇతర కీలక సేవలను ఎఐ సాంకేతికతతో అనుసంధానించబడినట్లు చెప్పారు. అలాగే ఇడిజిఇ సర్టిఫికేషన్ పొందిన మొట్టమొదటి ఆస్పత్రి ఇదే కానుందని అన్నారు. సిసిఆర్‌సికి సౌరశక్తితో విద్యుత్‌ను అందిస్తుండటంతో, 25శాతం కర్బన ఉద్గారాల విడుదలతో పర్యావరణ హితంగా నిలవనుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా 2050 నాటికి కర్బన ఉద్గారాల విడుదలను జీరో స్థాయికి చేరాల్చలని భావిస్తున్నట్లు తెలిపారు.

# కర్ణాటకలో కూలిన ప్రైవేట్ విమానం

## పైలట్లకు తీవ్ర గాయాలు



**విజయపుర – ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన తేలికపాటి ప్రైవేట్ విమానం సాంకేతిక సమస్య కారణంగా ఆదివారం కర్ణాటకలో కూలిపోయింది. ఈ ఘటనలో కెప్టెన్, శిక్షణ పైలట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను వెంటనే దగ్గర్లోని దవాఖానకు తరలించారు. విజయపుర జిల్లాలోని మంగళూరు గ్రామంలోని ఓ పొలంలోని నేలను విమానం ఢీ కొట్టింది.దీంతో దాని ముందు భాగం బాగా దెబ్బ తింది. విమానం కలబురగి నుంచి బెళగావి వెళుతుండగా ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తి హఠాత్తుగా ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# కాంగ్రెస్ ఎంపీతో పాక్ ఏజెంట్‌కు సంబంధాలు

## అస్సాం ముఖ్యమంత్రి హిమాంత ఆరోపణ



**గౌహతి – ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోరుకు, ఆయన భార్య ఎలిజబెత్ గొగోరుకు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ వేదికలపై భారత్‌ను విమర్శించే పాక్ జాతీయుడు అలీ తౌఖీర్ షేక్‌తో ఎలిజబెత్‌కు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్‌కు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గౌహతిలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో హిమాంత మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థానీ ఏజెంట్ అలీతో గౌరవ్ గొగొరు, ఆయన భార్య, బ్రిటన్ పౌరురాలైన ఎలిజబెత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2011లో ఆమె అమె రికా నుంచి పాకిస్థాన్‌కు వెళ్లారు. అక్కడ పాక్ సంస్థ ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. ఆ తర్వాత భారత్‌కు బదిలీ చేసింది. ఆమె జీతాన్ని అలీ చెల్లించాడు. ఎలిజబెత్ భారత్‌లోని ఒక సంస్థలో పనిచేస్తూ దేశానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పాకిస్థాన్‌కు చేరవేశారు. తొమ్మిది సార్లు పాక్‌కు వెళ్లారు' అంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఈ ఆరోపణలను గొగోరు తీవ్రంగా ఖండించారు. ఈ శతాబ్దంలోనే అత్యంత ఘోరమైన ప్రెస్ కాన్ఫరెన్స్‌గా ఆయన అభివర్ణించారు. సి-గ్రేడ్ సినిమా కంటే దారుణంగా ఉందన్నారు. అత్యంత బుద్ధిహీన మైన, బూటకపు పాయింట్లుగా కొట్టిపారేశారు.

# అమెరికా సైనిక మోహరింపులకు భయపడబోం : ఇరాన్



**టెహ్రాన్ –**
**– ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
అమెరికాతో చర్చల్లో యురేనియం శుద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఇరాన్ తేల్చిచెప్పింది. అరేబియా సముద్రంలో అమెరికా మోహరింపులకు తాము భయపడేది లేదని స్పష్టంచేసింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అగర్చీ ఎఫ్ఎఫ్‌పీ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'యుద్ధం వచ్చినా యురేనియం శుద్ధి విషయంలో వెనక్కి తగ్గబోమని మేం ఎందుకు నొక్కి చెబుతున్నాం?ఎందుకంటే తమను ఆదేశించే హక్కు ఎవరికీ లేదు' అని ఆయన స్పష్టంచేశారు. అరేబియా సముద్రంలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధ నౌకను అమెరికా మోహరించడాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమను భయపెట్టలేదని స్పష్టంచేశారు.

## మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలు..

# మైనర్‌తో ఓటేయించిన ఎమ్మెల్యే!




**సోలాపూర్**
**– ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
మహారాష్ట్ర జిల్లా పరిషద్, పంచాయతీ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా పోలింగ్ బూత్‌ల్లోకి మైనర్లు వెళ్లటం వివాదంగా మారింది. సోలాపూర్, ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో చోటుచేసుకున్న రెండు వేర్వేరు ఘటనలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో తన కుమారుడితో కలిసి ఓ శివసేన ఎమ్మెల్యే నేరుగా పోలింగ్ బూత్‌లో ఓటు వేసినట్టు వీడియో ఫుటేజ్‌లో కనిపించింది.

# చీనాబ్ నదిపై మెగా ప్రాజెక్ట్ పనులు షురూ!



**న్యూఢిల్లీ, –**
**– ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన తర్వాత, చీనాబ్ నదిపై భారత్ భారీ జల విద్యుత్తు ప్రాజెక్ట్ నిర్మించబోతున్నది. రూ.5,129 కోట్ల విలువైన సావల్‌కోట్ జల విద్యుత్తు ప్రాజెక్ట్ పనులను కేంద్రం ప్రారంభించింది.జమ్ముకశ్మీర్ ఉధంపూర్-రాంబాన్ జిల్లాలో ఈ మెగా ప్రాజెక్ట్‌ను నిర్మించడానికి ఫిబ్రవరి 5న పలు కంపెనీల నుంచి నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) బిడ్లను ఆహ్వానించింది.


# మార్చి 31 నాటికి.. నక్సల్స్ రహిత దేశంగా భారత్

మొదటి తరువాయి

దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్, ఛత్తీసగఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా విధ్వంసకర కమ్యూనిస్టు సిద్ధాంతం దేశానికి ఇక ఎంతమాత్రం అవసరం లేదని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలైట్లు తమ ఆయుధాలను వీడాలని కోరారు. నవా రాయ్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన ఒక కాంక్లేవ్‌లో మాట్లాడుతూ ఈమేరకు పేర్కొన్నారు. కమ్యూనిస్టుల పాలన ఉన్నచోట అభివృద్ధి ఉండదన్నారు. ప్రజాస్వామ్యంలో ఆ సిద్ధాంతానికి కాలం చెల్లిందని, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లలో వారి పాలన ముగిసిందన్నారు. కేరళలో ఉన్నా అక్కడా తిరువనంతపురం నుంచి మార్పు మొదలైందని పేర్కొన్నారు.

# తెలంగాణలో'రహ-వీర్'!

మొదటి తరువాయి




ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపింది. గుడ్ సమారిటన్లకు చట్టపరంగా పూర్తి రక్షణ ఉంటుందని, పోలీసు దర్యాప్తులు, కోర్టు విచారణల పేరుతో వేధింపులు ఉండవని రవాణా శాఖ స్పష్టం చేసింది. ప్రమాదానికి గురైన బాధితులకు ఆస్పత్రుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ వైద్యసేవలు అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. పథకం అమలులో భాగంగా జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు విస్తృత ప్రచారం కల్పించాలని సర్క్యులర్ జారీ చేసింది. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, ఎస్పీ, జిల్లా మెడికల్, హెల్త్ అధికారులు సభ్యులుగా, జిల్లా రవాణా శాఖ అధికారి కన్వీనర్‌గావ్యవహరిస్తారని పేర్కొంది. ప్రమాద సమయంలో సహాయం చేసిన వ్యక్తి వివరాలను సంబంధిత ఎస్‌హెచ్‌ఓ, ఆస్పత్రి అధికారులు నమోదు చేసి, పోలీసు అధికారి ద్వారా జిల్లా కమిటీకి సిఫార్సు చేస్తారు. కమిటీ ఆమోదం పొందిన అనంతరం అర్హులైన వ్యక్తులను 'రహ-వీర్'గా ఎంపిక చేసి, వివరాలను రవాణా కమిషనర్‌కు పంపిస్తారు. అనంతరంనగదు బహుమతి అందజేస్తామని రవాణాశాఖ తెలిపింది. "రోడ్డు భద్రత-ప్రతి ఒక్కరి బాధ్యత"అనే సందేశంతో రహ-వీర్ పథకాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరింది.

# సంఘ్ ఆదేశిస్తే తక్షణం పదవి నుంచి దిగిపోతా

మొదటి తరువాయి

మెజార్టీ, మైనార్టీ లేదని, అంతా ఒకటే సమాజమన్నారు. ముస్లిం, క్రైస్తవ సమాజాలతో పరస్పర విశ్వాసం, స్నేహంతో చర్చలు సాగాలన్నారు. జనాభా అసంతులనకు మతమార్పిళ్లు, అక్రమ చొరబాట్లు, జననాల రేటు తగ్గడం కారణమని చెప్పారు. కనీసం ముగ్గురు పిల్లల్ని కనాలని, అయితే ఇది ఆయా కుటుంబాల ఇష్టాన్ని బట్టి ఉంటుందన్నారు. ప్రలోభాలతో పాటు బలవంతంగా మతం మారిన వారిని తిరిగి హిందూమతంలోకి తీసుకువచ్చేందుకు ఘర్ వాపసీ సరైన పరిష్కారమని చెప్పారు. దేశంలో ప్రస్తుతం కులాన్ని రాజకీయ, స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఏ కులం వారైనా సంఘ్ చీఫ్ కావొచ్చని భాగవత్ స్పష్టం చేశారు. వందేళ్ల ఆర్ఎ?సఎస్ యువ సంస్థ అని చెబుతూ, కార్యకర్తల సగటు వయసు 28అని, 25కు తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని చెప్పారు. దేశ ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు భావిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో 1.25కోట్ల మంది హిందువులు ఐకమత్యంతో పోరాడాలని సూచించారు. వీర్ సావర్కర్‌కు భారతరత్న ఇస్తే దాని ప్రతిష్ఠ పెరుగుతుందని భాగవత్ చెప్పారు. ఈ ప్రతిపాదనపై కాంగ్రెస్ మండిపడింది. సావర్కర్‌కు ఏ ప్రాతిపదికన భారతరత్న ఇవ్వాలని ప్రశ్నించింది.

# మలేసియాలో త్వరలో యూపీఐ సేవలు..

మొదటి తరువాయి

లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి. బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు. టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది. మరోవైపు దేశంలో యూపీఐ సేవలు దూసుకెళ్తున్నాయి. గత ఏడాది 640 మిలియన్ల ట్రాన్సాక్షన్స్ జరిగినట్లు గణాంకాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది వాడుతున్న వీసా కార్డ్ సేవల కంటే మన యూపీఐ సేవలే అధికం. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌లో సగానికిపైగా ఇండియాలోనే జరుగుతున్నాయి. ఇక.. మోదీ రెండు రోజుల మలేసియా పర్యటనలో భాగంగా ఆ దేశంతో కీలక ఒప్పందాలు చేసుకున్నారు. రక్షణ, వ్యాపారం, సహకారం,సెమీకండక్టర్ల సరఫరా వంటి అంశాల్లో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. మరోవైపు వివాదాస్పద మత గురువు జాకీర్ నాయక్‌ను ఇండియాకు అప్పగించే అంశంపై కూడా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. ఇండియాకు చెందిన జాకీర్ నాయక్.. కొన్నేళ్లుగా మలేసియాలో ఉంటున్నాడు.

# నేడు సీఎం నేతృత్వంలో మంత్రులు, కార్యదర్శుల భేటీ

మొదటి తరువాయి

రాష్ట్రంలోకి వచ్చిన పెట్టుబడులు, ప్రస్తుతం చేపట్టిన పీపీపీ ప్రాజెక్టుల పురోగతి అంశాలపై సమావేశంలో చర్చ జరగనుంది. రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై కూడా సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై సమీక్షించనున్నారు. 2026-27లో శాఖలు తీసుకోవాల్సిన కార్యాచరణ, చేరుకోవాల్సిన లక్ష్యాలపై మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు.

# వైసిపి మూకలు అసత్య ప్రచారాలు మానుకోండి.

మొదటి తరువాయి

తహశీల్దార్,పోలీస్ స్టేషన్ లలో ఇంకా వైసిపి కి మద్దతుగానే అధికార యంత్రాంగం పనిచేస్తున్న విషయాన్నిమంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చా అన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తులసిరెడ్డి అంటే ఉమ్మడి జిల్లాలో మీరు అందరికీ తెలుసు,వారికి మీరు తెలుసని ప్రశంసలు కురిపించడంతో అందరు చప్పట్లు కొట్టారు.రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో బూత్ సమస్యలు తెలుసన్నారు.బూత్ కు సంబంధించిన అన్ని విషయాలు తెలుసని కార్యకర్తలు ఎవరు ఇబ్బందులు పడకుండా ఇంచార్జ్ మినిస్టర్ తో మాట్లాడి జిల్లా ఎస్పీ,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా ఏర్పాటు



చేస్తానని హామీ ఇచ్చాడు.కార్యకర్తలు సమస్యలు వచ్చినప్పుడు ధైర్యం గా బయట పెడితే కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని అన్నారు.మంగళగిరిలో జరిగింది ఒకటి అయితే నా పై కక్షతో కొందరు వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.వాస్తవాలు తెలుసుకొని పోస్టింగ్స్ పెట్టాలన్నారు.సోషల్ మీడియా లో అవాస్తవాలు రాసిన వారిపై పరువునష్టం దాఖలు చేస్తానని హెచ్చరించారు..మంగళగిరిలో జరిగిన సమావేశం విడియో లను మీడియా కు అందించి అక్కడ జరిగిన విషయం మీరే చూడాలని పేర్కొన్నారు.కళ్ళతో చూసి,చెవులతో విన్నట్టు వైసిపి ముఖాలు కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు.

# ఈడీ రెడీ

మొదటి తరువాయి

36 మందిపై నెల్లూరు ఏసీబీ కోర్టులో చార్జిషీటు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. నెయ్యి సరఫరాలో రూ.235 కోట్ల అక్రమాలు జరిగినట్లు తేల్చింది. ఇందులో రూ.20 కోట్లకు పైగా హవాలా జరిగిందని.. ఆ సొమ్ము తిరుపతిలోని మంగళం వద్ద ఉన్న ఓ ఇంటికి చేరినట్లు కనిపెట్టింది. అందులో రూ.75 లక్షలు టీటీడీ డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి, ఇంకో రూ.31 లక్షలు కమిషన్ ఏజెంటు శ్రీనివాసన్‌కు పోగా.. నికరంగా రూ.19.86 కోట్లు వైష్ణవీ డెయిరీ సీఈవో అపూర్వ చావ్డాకు చేరినట్లు నిర్ధారణ అయింది. అక్కడి నుంచి డబ్బు ఎక్కడికి వెళ్లిందనేది మిస్టరీనే. భోలేబాబా నిర్వాహకులు పొమిల్ జైన్, విపిన్ జైన్, ఢిల్లీ చాందినీ చౌక్ వ్యాపారి ఆశిశ్ అగర్వాల్(ఏ15) ఈ రాకెట్‌లో కీలకం. చాందినీచౌక్‌లో అగర్వాల్‌కు ఓ హవాలా దుకాణం (షాపు నం.304) ఉంది. నెయ్యిని ఇతడి నుంచి కొన్నట్లు భోలేబాబా నిర్వాహకులు తప్పుడు పత్రాలు సృష్టించారు. ఇందుకు భోలేబాబా





ఖాతాల నుంచి అగర్వాల్‌కు నగదు చెల్లింపులు జరిగాయి. ఆ డబ్బును అతడు విత్‌డ్రా చేసి హవాలా మార్గంలో నడిపించాడు. తొలుత రాధేశ్యామ్ ఓజా నడిపిస్తున్న హవాలా షాపు (నం.287)నకు.. తర్వాత అదే ప్రాంతంలో ఉన్న రిషబ్ జైన్ అనే మరో హవాలా వ్యాపారి(షాపు నం.18బీ)కి.. అటు నుంచి గ్వాలియర్‌కు చెందిన దీపక్ జైన్‌కు బదలాయిస్తూ వచ్చారు. దీపక్‌కు హవాలా మార్గంలో చేరిన డబ్బును తిరిగి వైట్‌గా మార్చి.. భోలేబాబా కంపెనీకే పంపించారు. ఆ డబ్బును పటేల్ లాలాభాయి తన హవాలా ఏజెంట్లయిన బెజవాడలోని భార త్ భాయి, మదరమ్ దేవాసి(చెన్నై), హైదరాబాద్‌కు చెందిన అర్జున్ గోస్వామిలకు పంపినట్లు తేలింది. ఈ సమాచారం ఆధారంగా ఈసీఐఆర్ నమోదుచేసిన ఈడీ.. త్వరలో ముడుపుల లబ్ధిదారులు, ఏజెంట్లకు నోటీసులు జారీచేసి విచారణ జరుపనుంది.

# కాంగ్రెస్ సర్కార్‌తో విసుగెత్తిన జనం..

**-మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి**
**-మెదక్ లో గులాబీ జోరు..**
**-ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్..**

మెదక్ జిల్లా-

పోరాడి సాధించుకున్న తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలని జనం కోరుకుంటున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం . పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18, 17, 16,19 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు టేకు శంకర్ బట్టి లలిత జగపతి, అవారి. రాజశేఖర్, గొల్ల బోయిన సునీల్ లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన జనం సారూ..కారు.. సర్కారే మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. కేసీఆర్



ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీఆర్ఎస్‌ను ఓడించి తప్పు చేశామని జనం భావిస్తున్నారన్నారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, ఆసరా పింఛన్లు, రూ.4వేలు, రైతు భరోసా రూ.15వేలు, కేసీఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు ఎగ్గొట్టారని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తూ మమ్మల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మెదక్ మున్సిపాలిటీని అభివృద్ధి చేశానని వివరించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును గ్రహించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విషయాన్ని గ్రహించే ప్రజలపై వత్తిడి తెస్తూ, బెదిరిస్తున్నారన్నారు. ఈ ప్రచారంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వార్డ్ ఇన్చార్జులు, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

**-బిఆర్ఎస్ కు ఓటేస్తే మోరీలో వేసినట్లే**
**పదేళ్లలో బిఆర్ఎస్ మెదక్ కు చేసిందేమి లేదు**
**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్**

మెదక్ జిల్లా-

అధికార కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మెదక్ పట్టణంలోని 6,11,27వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపన అయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ళు మెదక్ ను పాలించిన బిఆర్ఎస్ నేతలు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు.బిఆర్ఎస్ కు ఓటేస్తే మోరీలో వేసినట్లేనన్నారు.ప్రజా పాలన ప్రభుత్వానికి అన్ని ప్రాంతాలు సమానమని ఆయన



పేర్కొన్నారు. తెలంగాణ లో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ మినహా ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ చిల్లరగాళ్లకు టికెట్లు ఇచ్చిందని ఆరోపించారు.తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల కు,ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చికి సీఎం ను ఎప్పుడైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే కాగానే సీఎం రేవంత్ రెడ్డి ని మెదక్ కు తెచ్చి ఏడుపాయల అభివృద్ధి కి రూ 30కోట్లు, చర్చి అభివృద్ధి కి రూ 30కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధి నిమిత్తం ఇటీవల రూ 83కోట్లు వచ్చాయన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లో మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కి వందలాదికోట్లు కేటాయించినట్లు తెలిపారు.అభివృద్ధి ని కాంక్షించే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హరిత నర్సింగ్ రావ్, నస్రిన్ బేగం, అయితారం లలిత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాదర్ తదితరులు ఉన్నారు

డ్రీమ్ టైమ్స్
తెలుగు దిన పత్రిక
DREAM TIMES DAILY NEWS PAPER
సోమవారం
09-02-2026



# సంపాదకీయం

## వన్య ప్రాణుల వలస



ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన ఇళ్ల గడప వరకూ వచ్చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అడవులను నరికివేయడం, ఖనిజాల వెలికితీత పేరుతో బడా కార్పొరేట్లకు భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ సంఘర్షణ. వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అడవి ప్రదేశం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి-వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్క. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి అందరికి తప్పనిసరి, కానీ ఇది మనందరి ఆస్తి కాదు' అంటారు గాంధీజీ. కానీ, మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ... విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. తాజాగా తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు ఆరు రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం... మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల వేగవంతమైన క్షీణతకు దారితీస్తోంది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. 'ఒక ఆకు పడిపోతే ఆ మొక్క నొప్పి పడదా?' అంటారు రామకృష్ణ పరమహంస. అలాగే, ఒక చెట్టు పడిపోయినా ప్రకృతి నొప్పి పడుతుంది. ఇప్పుడు దేశానికి కావాల్సింది సానుభూతి కాదు- అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం. 'ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడాలి' అంటారు పర్యావరణవేత్త రఘుచంద్రన్. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు... బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా... అధికారులకు తెలియజేయాలి. గ్రామాల్లో అవేర్‌నెస్ క్యాంపెయిన్లు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం...అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి.

# ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ వైఖరికి, రాజీ వైఖరికి తావులేదు

**న్యూఢిల్లీ - ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**



ఉగ్రవాదం విషయంలో భారత్ రాజీపడబోదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టంచేశారు. మలేషియా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం తో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, జాతీయ భద్రత, సెమీ కండక్టర్లు, వాణిజ్యం సహా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు.సమావేశం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్‌కు మలేషియాతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని చెప్పారు. ఇరు దేశాలు విభిన్న రంగాల్లో సంబంధాలను మరింత శక్తిమంతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఉగ్రవాదంపై తమ సందేశం స్పష్టంగా ఉందని అన్నారు. ఈ విషయంలో ద్వంద్వ వైఖరికి, రాజీ వైఖరికి తావులేదని స్పష్టంచేశారు. భారత్-మలేషియా దేశాలు సముద్ర సరిహద్దులు పంచుకుంటున్నాయని, ఇరుదేశాల ప్రజల మధ్య లోతైన ఆత్మీయ బంధం ఉన్నదని ప్రధాని చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతం ప్రపంచానికి వృద్ధి యంత్రంగా మారిందని పేర్కొన్నారు. భారత్-మలేషియా మధ్య ఆరు కీలక ఒప్పందాలు జరిగాయని తెలిపారు. అంతకుముందు కౌలాలంపూర్ విమానాశ్రయంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది.

# 97 ఏండ్ల వయసులో గర్ల్‌ఫ్రెండ్‌తో పెండ్లి



**సింగపూర్ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

సింగపూర్‌లో ఓ వృద్ధుడు(97) 50 ఏండ్ల నిరీక్షణ తర్వాత తన గర్ల్‌ఫ్రెండ్‌ను పెండ్లి చేసుకోనున్నారు. వృద్ధుడికి 1950లో పెండ్లయ్యింది. అయితే 1971లో అతడు తన కార్యదర్శితో ప్రేమలో పడ్డాడు. 2014లో తన భార్య చనిపోయిన తర్వాత 2016లో తన ప్రియురాలిని తన ఇంటికి తీసుకొచ్చి ఆమెతో కలిసి జీవిస్తున్నాడు. 2021లో వారిద్దరూ పెండ్లి చేసుకోవాలనుకున్నారు.అయితే తన తండ్రికి చిత్త వైకల్యం ఉందని, ఆయన ప్రియురాలు ఆయన ఆస్తి కోసమే పెండ్లికి ఒప్పుకొందని వృద్ధుడి కుమారుడు కోర్టులో కేసు వేశాడు. అయితే వైద్య పరీక్షల ప్రకారం వృద్ధుడు ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపిన కోర్టు వారిద్దరి 50 ఏండ్ల సంబంధాన్ని మోసమని పేర్కొనడం సరైంది కాదని తీర్పు ఇచ్చింది.

# డల్లాస్‌లా లేదు.. పాకిస్తాన్‌లో ఉన్నట్లుంది..

### అమెరికా ఇస్లామైజేషన్‌పై రిపబ్లికన్ నేత సంచలనం



**న్యూఢిల్లీ - ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

అమెరికాలోని పలు నగరాల్లో పెరిగిపోతున్న ఇస్లామైజేషన్‌పై అధికార రిపబ్లికన్ పార్టీకి చెందిన నేత ఒకరు సంచలన వ్యాఖ్యలు చేశారు. తన సొంత నగరమైన డల్లాస్ తనకు పాకిస్తాన్‌లా అనిపిస్తోందని రిపబ్లికన్ నేత బ్రాండన్ గిల్ వ్యాఖ్యానించారు. డల్లాస్ నగరంతోపాటు అమెరికాలో పెరుగుతున్న ఇస్లామైజేషన్‌పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.టెక్సాస్ నగరంలోని ఒక మాల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు బ్రాండన్ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "ముస్లింలు భారీ సంఖ్యలో వలస రావడం వల్ల మనకు తెలిసిన, మనం ప్రేమించే నిజమైన అమెరికా అంతమవుతోంది. ముఖ్యంగా డల్లాస్ నగరం ఇస్లామీకరణగా మారడంపై చాలా మంది అమెరికన్లు ఆవేదనకు, నిరాశకు లోనవుతున్నారు. తరాలుగా మనకు సొంతమైన నేలపై మసీదులు పుట్టుకొస్తున్నాయని స్థానికులు ఆవేదనగా చెబుతున్నారు. ఈ చారిత్రక నగర పరిసరాలు మొత్తం మారిపోతున్నాయి. డల్లాస్‌లోని మాల్స్‌కు వెళ్లి చూడండి. అక్కడ చూస్తే డల్లాస్‌లో ఉన్నట్లు లేదు. పాకిస్తాన్‌లో ఉన్నట్లు ఉంది. టెక్సాస్ ప్రజలు డల్లాస్‌ను చూడాలి. మన సంస్కృతి, సమాజం, ప్రదేశాలు మొత్తం సిద్ధాంతపరంగా మారిపోయాయి" అని బ్రాండన్ అన్నారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై అమెరికన్ ముస్లిం కమ్యూనిటీకి చెందిన పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడుతున్నారు. గతంలో ఆయన ముస్లింల దగ్గరకు ఫండ్స్ కోసం వచ్చారని విమర్శిస్తున్నారు.

# గల్వాన్ ఘర్షణ తర్వాత చైనా అణు పరీక్షలు!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

భారత్‌తో గల్వాన్ ఘర్షణ జరిగిన కొద్ది రోజులకే చైనా రహస్యంగా అణు పరీక్షలు జరిపినట్టు అమెరికా విదేశాంగ శాఖ ఉన్నతాధికారి థామస్ డినానో కీలక వ్యాఖ్యలు చేశారు. 'చైనా అత్యంత రహస్యంగా అణు పరీక్షలను జరిపింది.దీని ప్రభావం బయటి ప్రపంచానికి తెలియకుండా 'డీకప్లింగ్' అనే పద్ధతిని కూడా ఉపయోగించింది. ఇలాంటిదే ఒక అణు పరీక్ష 2020 జూన్ 22న నిర్వహించింది' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలను చైనా ఇప్పటివరకు ఖండించలేదు. గల్వాన్ ఘర్షణలో ఎంతమంది సైనికులు చనిపోయారన్నది చైనా అధికారికంగా తెలుపలేదు. నిఘా వర్గాల నివేదిక ప్రకారం, సుమారుగా 40 మంది చనిపోయారు.

# జపాన్ ఎన్నికల్లో తకైచీ పార్టీదే విజయం





**టోక్యో, ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**

జపాన్ పార్లమెంట్ దిగువ సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ప్రధాని తకైచీ నేతృత్వంలోని ఎల్‌డీపీ (లిబరల్ డెమొక్రటిక్ పార్టీ) ఘన విజయం సాధించింది.ఎన్నికల ఫలితాలపై జపనీస్ మీడియా కథనాల ప్రకారం, ఎల్‌డీపీ ఈసారి మెజార్టీ మార్క్ 261ను దాటేసింది. మొత్తం 465 స్థానాలకుగాను 271 స్థానాలను ఎల్‌డీపీ కైవసం చేసుకుంది.

# రష్యాలో భారత విద్యార్థులకు కత్తిపోట్లు

### నాజీ గ్రూప్ బాలుడి దుశ్చర్య

**ఉఫా ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**



రష్యాలోని బష్కోర్టోస్టాన్ రిపబ్లిక్‌లో జరిగిన కత్తి దాడిలో నలుగురు భారత విద్యార్థులు సహా పలువురు గాయపడ్డారు. గాయపడ్డ భారత విద్యార్థులు కోలుకుంటున్నట్లు భారత ఎంబసీ ఆదివారం తెలిపింది. ఎంబసీ అధికారులు ఆదివారం వారిని పరామర్శించారు. శనివారం రాత్రి ఉఫా నగరంలోని స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఈ ఘటన జరిగిందని మాస్కోలోని భారత ఎంబసీ ఎక్స్‌లో ట్వీట్ చేసింది దాడికి పాల్పడిన 15 ఏండ్ల బాలుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు తన అరెస్ట్‌ను ప్రతిఘటించాడు. అరెస్ట్ చేయడానికి ప్రయత్నించిన ఇద్దరు పోలీసులను గాయపరిచాడు. తనను తాను గాయపరుచుకుని ఆత్మహత్యకు యత్నించాడు. నిందితుడు కొత్త నాజీ అనుకూల గ్రూప్‌కు చెందిన వాడని స్థానిక మీడియా వెల్లడించింది.

# అసత్య ప్రచారాలు చేస్తే కోర్టులో దావా వేస్తా





- టీడీపీ నేత తాతిరెడ్డి తులసి రెడ్డి
= వైసీపీ నేతలకు తాతిరెడ్డి హెచ్చరిక
= వక్రీకరించి ప్రచారాలు చేస్తే తగిన బుద్ధి చెబుతాం

**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ముఖాముఖి సమావేశంలోని చర్చలు, సంభాషణలను వక్రీకరించి అసత్య ప్రచారాలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని టీడీపీ నాయకులు, ఏపీ మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి హెచ్చరించారు. వర్క్ షాప్ లో జరిగిన చర్చలు, సంభాషణలపై వాస్తవాలను పక్కన పెట్టి సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తే కోర్టులో పరువు నష్టం దావా వేస్తామని చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గత శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి వర్క్ షాపులో నారా లోకేష్ బాబు అధ్యక్షతన జరిగిన ముఖాముఖి చర్చలను వక్రీకరించి సోషల్ మీడియా వేదికగా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో బూత్ లెవెల్ వర్క్ షాపులో తనకు ముఖా ముఖి కార్యక్రమంలో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారన్నారు. తమ జిల్లాలోని బూత్ స్థాయి విషయాలు పోలీస్, రెవెన్యూ కార్యాలయాల్లో టీడీపీ కార్యకర్తలకు ఏ మాత్రం పనులు జరగడం లేదని నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. స్పందించిన నారా లోకేష్ బాబు మాట్లాడుతూ తులసిరెడ్డి మాట్లాడిన విషయాల్లో వాస్తవాలు ఉన్నాయని, ఉమ్మడి జిల్లాలో అన్ని విషయాలపై అవగాహన ఉందని తనను ప్రశంసించారన్నారు. కార్యక్రమానికి హాజరైన నేతలు సైతం తాను చెప్పిన అంశాలపై ,చర్చలపై హాజరైన ప్రతి ఒక్కరు స్వాగతించి హర్షించారన్నారు. తాను చెప్పిన పలు అంశాలపై మంత్రి లోకేష్ బాబు స్పందిస్తూ సమస్యలను ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకొని వెళతా అన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు ఎవరైనా అవసర నిమిత్తం పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లినా కూర్చోబెట్టి, మంచి నీళ్ళు, కాఫీ ఇచ్చి మర్యాద చేసి సమస్యను మరి అడిగి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, తులసిరెడ్డి తమ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను గుర్తిస్తున్నామని చెప్పినట్లు అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తులసిరెడ్డి అందరికీ సుపరిచితులు అని, అన్ని విషయాలు ఆయనకు తెలుసని లోకేష్ ప్రశంసించినట్టు తెలిపారు. కానీ వర్క్ షాప్ లో జరిగిన ముఖాముఖి సమావేశంలో చోటు చేసుకున్న చర్చలు, సంభాషణలు అదే పనిగా వైసిపి మూకలు కొందరు కావాలని వక్రీకరించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలు రాస్తే స్వాగతిస్తామని, అసత్య ప్రచారాలు చేస్తే కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. అక్కడ జరిగిన కొన్ని వాస్తవాలు ప్రత్యేక చర్చలను ప్రజల ముందుకు తీసుకొస్తున్నామని, ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వ్యాపారవేత్త, పద్మశాలియ సంఘం నేత, టీడీపీ నాయకులు గౌరీనాథ్, మహానంది మాజీ ఎం.పి.పి నాగ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్






**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 8 (డ్రీమ్ టైమ్స్):**
నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయింబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కలను లబ్దిదారులకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్)లో ఆదివారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 54 మంది లబ్ధిదారులకు 29 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 29 లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్, నంద్యాల మండలం, గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. సహాయ నిధిని అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కౌన్సిలర్లు కండే శ్యాం సుందర్ లాల్, జైనాభి, షేక్ మున్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 12 న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
లేబర్ కోడ్ లు, జి .రామ్. జి ఉపాధి చట్టం, 2026 విత్తన చట్టం, విద్యుత్ చట్టం ల రద్దు కొరకు జరుగుతున్నదేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ జిల్లా రైతు సంఘం కార్యదర్శి టి రామచంద్రుడు, సిఐటియు కార్యదర్శి శ్రీనివాసులు కోరారు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక వర్గాలకు నష్టం కలిగించే విధంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ పేద, కౌలు రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు ఉపాధి కలిగించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా తెచ్చిన జి రామ్ జి ఉపాధి చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగామద్దతు ధరల చట్టం అమలు చేయాలని కోరారు అనంతరం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు.

## వైసిపి నాయకుని తల్లి మృతి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె,ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
మండలంలోని క్రిష్ణగిరి గ్రామ సర్పంచ్ చెర్లొకొత్తూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఒంటెద్దు చిన్నపరెడ్డి తల్లి ఒంటెద్దు ఆది లక్ష్మమ్మ మృతిచెందారు. ఆదివారం మండలంలోని చెర్లో కొత్తూరు గ్రామానికి చెందిన ఒంటెద్దు ఆదిలక్ష్మమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు వారి నివాసానికి వెళ్లి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.


## శ్రీ శైలానికి శివ స్వాములు ఏడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం.

-గూడూరు నీలకంఠేశ్వర స్వామి భక్త బృందం.



**గూడూరు ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
గూడూరు ఎస్ఐ శ్రీ రాజ కుల్లాయప్ప గారి సమక్షంలో శ్రీశైలంలో దాతల సహకారంతో ఏడు రోజులపాటు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి బయలుదేరుతున్న శివ స్వాములు మరియు నీలకంఠేశ్వర భక్త బృందం ఆదివారం నాడు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమం గత 23 సంవత్స రాలుగా గూడూరు నగర పంచాయతీ పట్టణ దాతల, మరియు గ్రామ పెద్దలు శివ స్వాముల కుటుంబాల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు మరియు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నట్లు , నిర్వాహకులు తెలిపారు మరియు శ్రీశైలం వచ్చేవాళ్లు గౌరీ సదన్ గంగా సదన్ ఎదురుగా ఉన్న బాల గణేష్ పార్క్ దగ్గరకు రాగలరని మనవి చేస్తున్నట్లు నీలకంటేశ్వర భక్త బృందం తెలిపారు.

## సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చినా ప్రచారాలు మానుకోవడం లేదు'




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
తిరుమల లడ్డూ ప్రసాదంతో కూటమి ప్రభుత్వ నేతలు కుటిల రాజకీయం చేస్తున్నారని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి విమర్శించారు. ఆదివారం సాయంత్రం తమ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని క్లీన్ చిట్ వచ్చినప్పటికీ దీనిని రాజకీయం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

## 38 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు'



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని చాగలమర్రిగ్రాాం బాలుర ఉన్నత పాఠశాలలో 1986-87 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ 38 ఏళ్ల అనంతరం కలుసుకొని, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్య నేర్పిన గురువులను సత్కరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కరిముల్లా, మధు, కిరణ్ కుమార్, జీఎం బాషా, చెలువయ్య, సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని మానుకోవాలి: ఆళ్లగడ్డ సీఐ



**రాడ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. టౌన్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ.. రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని మాసుకోవాలని సూచించారు. పదేపదే నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్ ఐలు షేక్ నగీన, శ్రీనివాస గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్ బేబీ షోలో కర్నూలు చిన్నారి జైన్ అష్రఫ్ కి మొదటి బహుమతి



**హైదరాబాద్ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
హైదరాబాదులో 85వ అల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో జరిగిన వెల్ బేబీ షోలో కర్నూలుకు చెందిన చిన్నారి సయ్యద్ జైన్ అష్రఫ్ మొదటి బహుమతి సాధించి విశేషంగా ఆకట్టుకున్నాడు. కర్నూలు, అనంతపురం జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పని చేసిన ఖాజా మొహిద్దిన్ కుమారుడు డాక్టర్.జావేద్ అష్రాఫ్, డాక్టర్. షాహిరా దంపతుల కుమారుడు సయ్యద్ జైన్ అష్రాఫ్ వెల్ బేబీ షోలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాడు. ఆదివారం సాయంత్రం హైదరాబాదు నగరంలోని నాంపల్లి లో 85వ అల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్- 2026 లో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా యశోద హాస్పిటల్, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన వెల్ బేబీ షోలో 15 నెలల సయ్యద్ జైన్ అష్రఫ్ మొదటి బహుమతి గెలుచుకున్నాడు. ఇక్కడే గత ఏడాది జరిగిన 100 రోజుల పిల్లలకు నిర్వహించిన వెల్ బేబీ షో లో కూడా జైన్ అష్రఫ్ మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగింది. మొదటి బహుమతి సాధించడం పట్ల అష్రాఫ్ తాత ఖాజా మొహిద్దిన్, తల్లిదండ్రులు డాక్టర్.జావేద్ అష్రాఫ్, డాక్టర్. షహిరా, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

### తాండ్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**కర్నూలు,ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
తాండ్రపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004--2005 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు 21 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకుని అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్నేళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా తమకు విద్యాబోధన చేసిన గురువులు, అలాగే పరమపదించిన పూర్వ విద్యార్థులు, విద్యార్థినుల జ్ఞాపకార్థంగా ఒక్క నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ స్నేహితులు పరస్పరం అనుభూతులను పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలతో ఆటపాటల్లో పాల్గొని, అందరూ కలిసి సామూహిక భోజనం చేశారు.తదనంతరం తమను తీర్చిదిద్దిన గురువులను దృశ్యాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి అందరికీ ఆహ్వాన పత్రికలు పంపించారు. అలాగే గురువులను ప్రత్యేకంగా వారి ఇళ్లకు వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురువులు రఘురాం రెడ్డి, డి. రాణి, ఇస్మాయిల్, లక్ష్మీనారాయణ, వరలక్ష్మి, ఆనందమ్మ పాల్గొనగా, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థినులు, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూజలు అందుకున్న అహోబిలేశ్వరులు



**అలగడ్డ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
పారువేట ఉత్సవాలలో భాగంగా జి. జంబులదిన్నె గ్రామం చేరుకున్న అహోబిలేశ్వరులను గ్రామస్థులు దర్శించుకుని పూజలు చేశారు. గుబగుండం గ్రామం నుంచి జంబులదిన్నె గ్రామానికి చేరుకోగానే గ్రామ ప్రజలు, వీఆర్వో పల్లకికి ఎదురేగి మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని తెలుపుల వద్ద ఆసీనులై ప్రజల నుంచి పూజలు అందుకొని బ్రహ్మోత్సవాలకు భక్తులను స్వయంగా ఆహ్వానించారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి





**= ఎన్ ఎండి ఫిరోజ్**
**- ది గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్**




**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 8 (డ్రీమ్ టైమ్స్)**
పట్టణంలో గెలీలి వెంకటేశ్వర విద్యాలయం 25 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని యాజమాన్యానికి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక మున్సిపల్ టౌన్ హాల్ నందు ది గెలివి వెంకటేశ్వర విద్యాలయం రజతోత్సవ వేడుకలు (సిల్వర్ జూబ్లీ సెలెబ్రేషన్స్) అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సంబరాల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మహానందిలో 16 నుండి రైతు సంబరాలు

**-భారీ ప్రైజ్ మనీలను ప్రకటించిన ఎం ఎస్ కౌర ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్**
**-అఖిల భారత ఒంగోలు జాతి వృషబ రాజముల బల ప్రదర్శన పోటీలకు18 భారీ ప్రైజ్ మనీలు ప్రకటించినట్లు మాలపాటి పుల్లయ్య చౌదరి.**




**శిరివెళ్ళ. (డ్రీమ్ టైమ్స్ న్యూస్)**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మహానంది పుణ్యక్షేత్రం నందు శ్రీ కామాక్షి సహిత శ్రీ మహానందిశ్వర స్వామి వారి సన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ఫిబ్రవరి 16 నుండి రైతు సంబరాలు అంబరాన్నట్ట పోతున్నాయని ఎం. ఎస్. కౌర ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మాలపాటి పుల్లయ్య చౌదరితెలియజేశారు. శిరివెళ్ల మండలం గుంపురమానుదిన్నె గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతు సంబరాలలో భాగంగా అఖిలభారత ఎద్దుల బల ప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్స్ విభాగం నాలుగు లక్షల 45000, న్యూ కేటగిరి విభాగం, 2,75,000 .పాలపళ్ల విభాగం 1,50,000 నగదు బహుమతులను ఎం ఎస్ కౌర ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపు మొత్తం 18 భారీ ప్రైజ్ మనీలను ప్రకటించామని మాలపాటి పుల్లయ్య చౌదరి తెలియజేశారు. 16.2. 2026 నిర్వహించే పోటీలలో మొదటి బహుమతి లక్ష యాభై వేలు, రెండవ బహుమతి లక్ష, మూడవ బహుమతి 80000 నాలుగవ బహుమతి 60000 ఐదవ బహుమతి 40000 ఆరవ బహుమతి, 25 000, 17 - 2 - 2026న జరిగే న్యూ కేటగిరి వృషభరాజ్యముల బల ప్రదర్శన పోటీలలో మొదటి బహుమతి 75000 రెండవ బహుమతి 60000 మూడవ బహుమతి 40000 నాలుగవ బహుమతి 30000 ఐదవ బహుమతి 20000 , 18 - 2 - 2026 న జరిగే పండ్ల వృషభరాజ్యముల బల ప్రదర్శన పోటీ విజేతలకు మొదటి బహుమతి 50,000 రెండవ బహుమతి 40000 మూడవ బహుమతి 30,000 నాలుగవ బహుమతి 20000 ఐదవ బహుమతి 10000 ఆరవ బహుమతి 7500 మొత్తం ప్రైజ్ మనీలను ఎంఎస్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రకటించినట్లు మాలపాటి పుల్లయ్య చౌదరి పేర్కొన్నారు. రైతు సంబరాలలో భాగంగా నిర్వహించే అఖిల భారత వృషభరాజముల బల ప్రదర్శన పోటీలను తిలకించేందుకు రైతులు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని మాలపాటి పుల్లయ్య చౌదరి తెలియజేశారు.

# ఘనంగా స్వాతి వేడుకలు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలం స్వామి ఆధ్వర్యంలో సుదర్శన హోమం కార్యక్రమం నిర్వహించారు శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజలలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మఠం సీఈఓ వి ఎల్. ఎన్. రామానుజన్, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


# పుట్టాలమ్మ క్షేత్రంలో మాఘమాస పూజలు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
అల్లగడ్డ మండలం ఆర్.కృష్ణాపురం సమీపంలో వెలసిన పుట్టాలమ్మ క్షేత్రంలో మాఘమాసం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. త్రేతా యుగంలో పరశురాముడు స్వయంగా ప్రతిష్ఠించిన పరశురామేశ్వరస్వామి, పార్వతీదేవి. శ్రీ యోగానంద నరసింహస్వామిని, లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# వైభవంగా స్వాతి వేడుకలు

**బనగానపల్లె ,ఫిబ్రవరి 8(డ్రీమ్ టైమ్స్)**
పట్టణ శివారులోని రవలకొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పవన నరసింహ స్వామి దేవస్థానంలో స్వాతి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఆదివారం శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పవన నరసింహ స్వామిలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఆధ్వర్యంలో స్వాతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బిజినెస్

## బంగారం కొనాలనుకునే వారికి గుడ్‌న్యూస్..

### నిలకడగా ధరలు



ఇంటర్‌నెట్ డెస్క్:
వారం క్రితం బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి చేరాయి. స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 1,80,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. అయితే, ఊహించని విధంగా రెండు రోజులకే బంగారం ధరలు భారీగా పతనం అయ్యాయి. రోజు రోజుకు తగ్గుతూ ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం ధరలు..

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం (ఆదివారం) బంగారం ధరలు పెరగలేదు, తగ్గలేదు. నిలకడగా ఉన్నాయి. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,56,600 పలుకుతోంది. అలాగే పది గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.1,43,550 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,17,450 వద్ద ట్రేడ్ అవుతోంది.


వెండి ధరలు ఇలా..

బంగారం ధరలలాగే వెండి ధరల్లో కూడా ఎలాంటి మార్పు లేదు. నిన్న కిలో వెండి ధర రూ.2,85,000 వద్ద ట్రేడ్ అయింది. 100 గ్రాముల వెండి ధర రూ.28,500 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు కూడా కిలో వెండి ధర రూ.2,85,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండి ధర రూ.28,500 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## యూపీఐ కొత్త రూల్స్..

### ఈ నెల నుంచే అమలు.. 10 సెకండ్లలోనే పేమెంట్

యూపీఐ సేవల్ని మరింత ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ వస్తోంది. ఈ నెలలో కూడా కొన్ని మార్పులు తీసుకొచ్చింది. ఇప్పటికే కొన్ని సేవలు అందుబాటులోకి రాగా.. మరికొన్ని సేవలు ప్రారంభమవుతాయి. వెరిఫికేషన్ ప్రమాణాలు పెంచుతూ, వినియోగదారులకు మరింత ఉపయోగపడేలా, మరింత పారదర్శకంగా ఈ మార్పులు ఉంటాయి. ఇకపై లావాదేవీలు త్వరగా, సురక్షితంగా పూర్తవుతాయి.కొత్త రూల్ ప్రకారం యూపీఐ లావాదేవీ జరిపినప్పుడు ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్) వేగంగా స్పందించాలి. అంటే ఒక ట్రాన్సాక్షన్ 10 సెకండ్లలో పూర్తవ్వాలి. ఇంతకుముందు ఈ సమయం 30 సెకండ్లు ఉండేది. త్వరగా ట్రాన్సాక్షన్ పూర్తైతే వినియోగదారులకు చాలా మేలు జరుగుతుంది. పీక్ టైంలో కూడా వెయిట్



చేయాల్సిన అవసరం ఉండదు. యూజర్ల వెరిఫికేషన్ ప్రక్రియ ద్వారా భారీ ట్రాన్సాక్షన్స్ త్వరగా, సురక్షితంగా చేసుకోవచ్చు. పేమెంట్ చేసేముందు స్పష్టమైన అంగీకారం తెలపాలి. అలాగే ఆటో డెడక్షన్స్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. ఇంకా చాలాకాలం నుంచి వాడకుండా ఉన్న యూపీఐ ఐడీలను తాత్కాలికంగా నిలిపివేస్తారు. వీటిని మళ్లీ వాడుకోవాలంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవాలి. దీనివల్ల అలాంటి అకౌంట్లు దుర్వినియోగం కాకుండా ఉంటాయి. ఇక చాలా మంది ఎదుర్కొనే సమస్య.. పేమెంట్ ఫెయిల్ అవ్వడం. అంటే యూజర్ల అకౌంట్ నుంచి డబ్బులు కట్ అవుతాయి. కానీ, పేమెంట్ అవ్వదు. ఇలాంటి విషయంలో డబ్బు రీఫండ్ అవ్వాలన్నా.. సమస్య పరిష్కారం కావాలన్నా కొన్నిసార్లు మూడు రోజులు, ఆపై వారం రోజులు కూడా పట్టేది. ఇకపై గంటల్లోనే ఈ సమస్య పరిష్కారం కావాలి. యూపీఐ యాప్స్ లేదా బ్యాంకులు దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. వేరే యూజర్ల నుంచి డబ్బు సెండ్ చేయమని అడిగే ప్రక్రియ ఇకపై కఠినతరం కానుంది. యూపీఐ యూజర్లు రిక్వెస్ట్ పంపించే సంఖ్య తగ్గుతుంది.

## భారత్ అమెరికా ట్రేడ్ డీల్..

### ఆ బైకులపై జీరో ట్యాక్స్! ఇక కుర్రాళ్లకు పండగే..

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం ప్రకారం 800 సిసి, 1,600 సిసి మధ్య ఇంజిన్ సామర్థ్యం కలిగిన హార్లే-డేవిడ్సన్ మోటార్ సైకిళ్లపై దిగుమతి సుంకాలను తొలగించాలని భారత్ నిర్ణయించింది. ఈ ఒప్పందం అమెరికన్ లగ్జరీ కార్లపై దిగుమతి సుంకాలను కూడా తగ్గిస్తుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలపై ఎలాంటి తగ్గింపు ఉండదు.

**హార్లే-డేవిడ్సన్ బైక్‌లపై నో టారిఫ్**

ఈ రాయితీలు ఒప్పందంపై సంతకం చేసిన వెంటనే అమల్లోకి వస్తాయి. ఇది మార్చి నెలలో జరిగే అవకాశం ఉంది. వచ్చే వారం అమెరికా కార్యనిర్వాహక ఉత్తర్వు జారీ చేసిన తర్వాత, భారత ఎగుమతులపై సుంకాలు 18 శాతానికి తగ్గించబడతాయి. ఇతర రాయితీలు, భారతదేశం



నుండి ఏవైనా సంబంధిత తగ్గింపులు వాణిజ్య ఒప్పందం అధికారికంగా సంతకం చేయబడినప్పుడు మాత్రమే అమల్లోకి వస్తాయి. ఇతర అధిక-నాణ్యత గల ICE కార్ల కోసం, 3,000 cc కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన కార్లపై భారతదేశం దిగుమతి సుంకాన్ని 110 శాతం నుండి 30 శాతానికి తగ్గిస్తుంది. ఈ ఒప్పందం కింద దిగువ, మధ్య స్థాయి ఆటోమొబైల్స్‌కు సుంకం రాయితీలు లభించవు. ప్రతిగా ఆటోమొబైల్ విడిభాగాల ఎగుమతుల కోసం భారతదేశం ప్రాధాన్యతా సుంకం-రేటు కోటాను పొందుతుంది. ఈ వాణిజ్య ఒప్పందం వెంటనే అమల్లోకి వచ్చినప్పుడు, కొన్ని భారతీయ ఆటో విడిభాగాలు అమెరికాలో సున్నా రేటుకు లభిస్తాయని, మరికొన్నింటిపై 18 శాతం పన్ను విధించబడుతుందని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ అన్నారు. భారతదేశం యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్‌తో (ఇండియా యుకె ట్రేడ్ డీల్) కూడా ఇలాంటి నిబంధనలపై ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం యూరోపియన్ లగ్జరీ వాహనాలపై దిగుమతి సుంకాలు క్రమంగా తగ్గుతాయి.

# స్పోర్ట్స్

## అండర్ -19 ప్రపంచకప్ జట్టులో ముగ్గురు భారత కుర్రాళ్లు.. ఓపెనర్‌గా వైభవ్..!

పురుషుల అండర్ -19 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారీ శతకంతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ కి మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోసి.. భారత జట్టు ఆరోసారి విజేతగా నిలవడంతో కీలకమైన వైభవ్ టోర్నమెంట్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ మెగా ఈవెంట్‌లో గొప్పగా రాణించిన టీమిండియా కుర్రాళ్లు కనిష్క్ చౌహన్, పేసర్ హెనిల్ పటేల్ ప్రపంచకప్ జట్టులో చోటు సంపాదించారు. రన్నరప్ ఇంగ్లండ్ టీమ్ నుంచి ముగ్గురిని పదకొండు మంది బృందంలోకి తీసుకున్నారు.ఐసీసీ నిర్వహించే ప్రతి వరల్డ్‌కప్ ముగిశాక తుది జట్టును ప్రకటించడం ఆనవాయితీ. ఈసారి పురుషుల అండర్ -19 ప్రపంచకప్ ముగియడమే ఆలస్యం సంచలన ప్రతిభతో ఆకట్టుకున్న 11 మందితో జట్టును ప్రకటించారు. క్రికెట్ దిగ్గజాలు ఇయాన్ బిషప్, లిడియా గ్రీన్‌వే, ఆండీ ఫ్లవర్, టెల్‌ఫోర్డ్ వైసేలతో కూడిన సెలెక్టర్ల బృందం ఆదివారం టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను వెల్లడించింది. ఇందులో భారత్ నుంచి వైభవ్‌తో పాటు కనిష్క్ చౌహన్, పేసర్ హెనిల్ పటేల్‌కు చోటు దక్కింది. ఇంగ్లండ్ కెప్టెన్ థామస్ రే వరల్డ్‌కప్ జట్టుకు సారథిగా ఎంపికయ్యాడు. అఫ్గనిస్థాన్ నుంచి ఇద్దరు ఆస్ట్రేలియా, వెస్టిండీస్, పాకిస్థాన్ ఒక్కరు ఈ టీమ్‌లోకి



ఎంపికయ్యారు.

**అండర్ -19 ప్రపంచకప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ :** వైభవ్ సూర్యవంశీ, కనిష్క్ చౌహన్, హెనిల్ పటేల్(భారత్), థామస్ రే(కెప్టెన్, ఇంగ్లండ్), ఒలివర్ పీకే(ఆస్ట్రేలియా), బేన్ మయెస్(ఇంగ్లండ్), నూరిస్తాని ఒమర్‌జాయ్(అఫ్గనిస్థాన్), విరన్ చముదిత(శ్రీలంక), ఫైజల్ ఖాన్ శిన్వారీ (అఫ్గనిస్థాన్), విటెల్ లవెస్(వెస్టిండీస్), మన్నీ లుమ్స్‌డెన్(ఇంగ్లండ్), అలీ రజా(పాకిస్థాన్).


**సూర్యవంశీ పిడుగల్లే**

జింబాబ్వే వేదికగా జరిగిన పురుషుల అండర్ -19 ప్రపంచకప్‌లో భారత జట్టు విజేతగా నిలిచింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ(175) పిడుగల్లే విరుచుకుపడగా.. కెప్టెన్ ఆయుశ్ మాత్రే(53), అభిగ్యాన్ కుందు(40)లు చెలరేగారు. ఆఖర్లో కనిష్క్ చౌహన్(37 నాటౌట్) మెరుపులతో 411 రన్స్ కొట్టిన టీమిండియా.. అనంతరం ప్రత్యర్థిని 311కే కట్టడి చేసింది. అంబ్రిష్(3-56), కనిష్క్(2-63), దీపేశ్(2-64) అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లారు. వంద పరుగుల తేడాతో నెగ్గిన భారత్.. రికార్డు స్థాయిలో ఆరోసారి ట్రోఫీని అందుకుంది.

## ప్రమాదంలో రోహిత్, విరాట్ భారీ రికార్డ్..


### సరికొత్త చరిత్రకు సిద్ధమైన దిగ్గజ ప్లేయర్

టీ20 ప్రపంచ కప్ 2026లో ఐదవ మ్యాచ్ నేపాల్ వర్సెస్ ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ టీం 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ చివరి బంతి వరకు కొనసాగింది. అయితే, ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ తన పేరిట కొత్త రికార్డ్ లిఖించుకున్నాడు.నేపాల్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో జోస్ బట్లర్ 17 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు ఉన్నాయి. దీంతో టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా శ్రీలంక మాజీ క్రికెట్ లెజెండ్ మహేల జయవర్ధనేను అధిగమించాడు.మహేల జయవర్ధనే తన కెరీర్‌లో మొత్తంలో 31 టీ20 ప్రపంచ



కప్ మ్యాచ్‌లు ఆడి 1016 పరుగులు చేశాడు. జోస్ బట్లర్ ఇప్పుడు 36 మ్యాచ్‌ల్లో 1039 పరుగులు చేసి, మూడో స్థానానికి చేరాడు. ఈ జాబితాలో భారత దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ముందున్నారు.విరాట్ కోహ్లీ 35 మ్యాచ్‌ల్లో 1,292 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ 47 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో 1,220 పరుగులు చేశాడు. అయితే, ఈ ఇద్దరు ఆటగాళ్లు టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అందువల్ల, జోస్ బట్లర్ అగ్రస్థానానికి చేరుకునే అవకాశం చాలా ఎక్కువ.రాబోయే మ్యాచ్‌లలో జోస్ బట్లర్ 234 పరుగులు చేస్తే, అతను రోహిత్ శర్మను అధిగమించి టాప్ 2లో చేరుతాడు. అయితే, విరాట్ కోహ్లీని అధిగమించాలంటే, అతను 254 పరుగులు చేయాల్సి ఉంది. అది బట్లర్‌కు అంత సులభం కాదు.

## ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో అఫ్ఘాన్‌పై నెగ్గిన న్యూజిలాండ్



: టీ20 ప్రపంచకప్‌ను న్యూజిలాండ్ జట్టు విజయంతో ప్రారంభించింది. ఇవాళ అఫ్ఘాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 183 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 17.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. న్యూజిలాండ్ బ్యాటర్లలో టిమ్ సీఫెర్ట్ (65) అర్ధశతకం చేయగా.. గ్లెన్ ఫిలిప్స్ (42), మార్క్ చాప్‌మన్ (28), డారిల్ మిచెల్ (25 నాటౌట్) రాణించారు.అఫ్గానిస్థాన్ బౌలర్లలో ముజీబ్ రెహమాన్ 2, ఒమర్జాయ్, రషీద్ ఖాన్, మహమ్మద్ నబీ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుల్బాదిన్ నబీ (63) అర్ధశతకం బాదాడు. సెదిఖుల్లా అటల్ (29), రెహమానుల్లా గుర్బాజ్ (27), దార్విస్ రసూలీ (20) తమ వంతు ప్రయత్నం చేశారు. మూడో వికెట్‌కు అటల్, గుల్బాదీన్ కలిసి 79 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. చివర్లో ఒమర్జాయ్ (14) రనౌటయ్యాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2 వికెట్లు తీయగా.. హెన్రీ, డఫీ, రచిన్ రవీంద్ర తలో వికెట్ దక్కించుకున్నారు.




## ఎమోషన్ అండ్ యాక్షన్ కలయికగా 'సీతా పయనం'.. ఆకట్టుకుంటున్న ట్రైలర్!

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'సీతా పయనం'. ఈ సినిమా ద్వారా ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా పరిచయమవుతుండగా.. కన్నడ స్టార్ ఉపేంద్ర మేనల్లుడు నిరంజన్ సుధీంద్ర ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం శనివారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ చూస్తుంటే.. ఒక చెఫ్ అయిన ఐశ్వర్య తన కారులో ప్రయాణిస్తూ, నిరంజన్ అనే తెలియని వ్యక్తికి లిఫ్ట్ ఇవ్వడంతో ఈ ప్రయాణం మొదలవుతుంది. అయితే ఈ ప్రయాణంలో వారి మధ్య సాగే సరదా సంభాషణలు, ఎదురయ్యే మలుపులు ఏంటి అనేది సినిమా కథ.ఈ సినిమాలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా.. అర్జున్ సర్జా ఒక పవర్ ఫుల్ పాత్రలో మెరుస్తున్నాడు. ఆయన మేనల్లుడు ధ్రువ సర్జా స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నాడు. మెలోడీ కింగ్ అనూప్ రూబెన్స్ అందించిన సంగీతం, సాయి మాధవ్ బుర్రా రాసిన డైలాగ్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ విజువల్స్ చాలా ఫ్రెష్‌గా ఉన్నాయి.



## హాట్‌హాట్ ఫోజులతో బుసలు కొడుతున్న 'ఆషికా'..

## పూజా హెగ్డేకే సవాల్ విసిరిన బుడతడు.. 'మౌనికా' డ్యాన్స్‌తో సోషల్ మీడియాలో రచ్చ!



సోషల్ మీడియాలో ఎప్పుడు ఏ వీడియో వైరల్ అవుతుందో చెప్పలేని. అయితే తాజాగా బుట్టబొమ్మ పూజా హెగ్డే నటించిన 'మౌనికా' (కూలీ సినిమాలోని పాట) సాంగ్‌కు ఒక చిన్నారి వేసిన స్టెప్పులు ఇప్పుడు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. రీసెంట్‌గా తమిళనాడులో జరిగిన ఒక ఈవెంట్‌కి పూజా హెగ్డే ముఖ్య అతిథిగా రాగా.. ఈ వేడుకలో వేదికపై వచ్చి పూజా హెగ్డేను మౌనిక డ్యాన్స్ చేయమని అభిమానులు కోరతారు. అయితే పూజా మౌనికా పాటకు డ్యాన్స్ చేస్తుండగా.. అదే వేదికపై ఒక బుడతడు పూజాకి షాక్ ఇస్తూ.. సూపర్ స్టెప్పులతో అదరగొట్టాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



## ఇండస్ట్రీని మార్చేస్తున్న వైరల్ వయ్యారి.. ఇక తెలుగులో అవకాశాలు లేనట్లేనా?

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన క్యూట్‌నెస్‌తో ఈ బ్యూటీ ఎంతో మంది మదిని దోచేసింది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. తన నటన, అందం, డ్యాన్స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేసి తన నటతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అయితే ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించినప్పటికీ, అవి చాలా వరకు డిజాస్టర్‌గా మిగిలాయి. దీంతో కొన్ని రోజుల పాటు ఈ అమ్మడుకు తెలుగులో అవకాశాలు తగ్గాయి, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మళ్లీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. సక్సెస్ ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా అవకాశాలు క్యూ కట్టాయి.శ్రీలీలకు తెలుగులో రావాల్సిన దానికంటే ఎక్కువ గుర్తింపే వచ్చింది.. కొన్నిసార్లు విజయాలు తక్కువగానే ఉన్నా అవకాశాలు మాత్రం అదిరిపోయాయి. రెండేళ్ళ పాటు గుక్క తిప్పుకోకుండా సినిమాలు చేసారు ఈ బ్యూటీ. ఈ మధ్యే కాస్త ఖాళీగా మారిపోయారు ఈ డాక్టర్ గారు. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే తెలుగులో శ్రీలీల చేస్తున్న సినిమా.ఉస్తాద్ కూడా ఇప్పుడు సైన్ చేసిన సినిమా కాదు.. ఏడాదిన్నర కిందే ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు శ్రీలీల. ఇది మినహా తెలుగులో పెద్దగా సినిమాలు చేయట్లేదు ఈ బ్యూటీ. పైగా వరస ఫ్లాపులు బాగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ టైమ్‌లో శ్రీలీల ఫోకస్ అంతా తమిళ, హిందీ వైపు వెళ్తుంది. ఇప్పటికే తమిళంలో పరాశక్తితో డెబ్యూ చేసారు శ్రీలీల పరాశక్తి ఫ్లాప్ అయినా.. తమిళం నుంచి శ్రీలీలకు ఆఫర్స్ మొదలయ్యాయి. తాజాగా ధనుష్, రాజ్ కుమార్ పెరియసామి సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్‌గా ఎంపికయ్యారు ఈ భామ. మరిన్ని సినిమాలు కూడా ఈ భామ చెంతకు వస్తున్నాయి. గతంలో కృతి శెట్టి, తమన్నా, మీనాక్షి చౌదరి ఇలా చాలా మంది హీరోయిన్లు ముందు తెలుగు.. ఆ తర్వాత తమిళంలో బిజీ అయ్యారు.

## ఇమాన్వికి బంపరాఫర్



ముందు చిన్న సినిమాలతో మొదలై.. కాలం కలిసి రావడంతో పెద్ద సినిమాలలో నటించేసి, స్టార్‌హీరోలతో జతకట్టి.. ఎట్టకేలకు తాము స్టార్ హీరోయిన్లమే అనిపించుకోవడానికి హీరోయిన్లు పడే కష్టం అంతాఇంతా కాదు. కానీ.. మన ఇన్‌స్టా స్టార్ ఇమాన్వీ ఇస్మాయిల్ మాత్రం ఇవేమీ చేయకుండానే.. తొలి సినిమాకే ఏకంగా పానిండియా సూపర్‌స్టార్ ప్రభాస్‌కే హీరోయిన్ అయి కూర్చుంది.'ఫౌజీ' సినిమాలో కథానాయికగా దర్శకుడు హను రాఘవపూడి ఈ ముద్దుగుమ్మను ఎంపిక చేయగానే.. 'తంతే బూరెల గంపలో పడటం అంటే ఇదే' అంటూ పలువురు అభిప్రాయాలు వెలిబుచ్చారు. నిజానికి కూడా ఆమె అదృష్టం మామూలుగా లేదు. ఎందుకంటే 'ఫౌజీ' నిర్మాణంలో ఉండగానే మరో భారీ అవకాశం ఈ అందాలభామను వరించినట్టు తెలిసింది. వివరాల్లోకెళ్తే.. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో కథానాయికగా ఇమాన్వీ అయితే బావుంటుందనే అభిప్రాయాన్ని పవన్‌తో సురేందర్‌రెడ్డి వ్యక్తం చేశారట. పవన్ కూడా ఈ విషయంపై సానుకూలంగా స్పందించారట. ఈ విషయంలో తాను పట్టించుకోనని, పాత్రకు ఎవరు సూట్ అయితే.. వారినే ఎంపిక చేయమని పవన్ ఖరాకండీగా చెప్పారట. దాంతో ఇమాన్వీ ఎంపిక దాదాపు ఖరారైందని తెలిసింది. అదృష్టం ఉంటే అవకాశాలు వాటంతటవే వస్తాయనడానికి ఇంతకంటే ఉదాహణ ఏంకావాలి?

## మరో టాలీవుడ్ డైరెక్టర్‌తో?



తమిళ స్టార్ హీరో సూర్య దృష్టంతా ప్రస్తుతం తెలుగు దర్శకుల మీదే ఉంది. ఇప్పటికే ఆయన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా మరో టాలీవుడ్ డైరెక్టర్ కథను కూడా ఆయన ఓకే చేసినట్టు విశ్వసనీయ సమాచారం.వివరాల్లోకెళ్తే.. దర్శకుడు పరశురామ్ ఇటీవలే సూర్యకు ఓ కథ వినిపించారట. సూర్యకు కూడా కథ నచ్చిందట. వారం పదిరోజుల్లో ఈ సినిమాపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని తెలిసింది. అన్నీ కుదిరితే దిల్‌రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తారట. ఈ సినిమాకు చెందిన అధికారిక ప్రకటన ఉగాదికి రావచ్చని వినికిడి

Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831